रजिस्ट्री सं डी–२२१

Registered No. D-221

రిజిస్ట్రీ సంఖ్య డి-221

Price: Rs. 5.00 Paise.

మూల్యము: రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र

# The Gazette of India

# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

Part XVI Section 1

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | २८ सितंबर, १९९२ | ६ अश्विन, १९१४ शक | खंड ७ |
| No. 1 | New Delhi | Monday | 28th September, 1992 | 6th Aswin, 1914 Saka | Vol. 7 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 28వ సెప్టెంబరు, 1992 | 6 ఆశ్వయుజ, 1914 శక | సంపుటము 7 |

MINISTRY OF LAW AND JUSTICE

(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 16th December, 1991/21st Agrahayan, 1913 Saka

The translations in Telugu of the following, namely:-

(1) The Official Secrets Act, 1923 (Act 19 of 1923)
(2) The Special Marriage Act, 1954 (Act 43 of 1954)
(3) The Essential Commodities Act, 1955 (Act 10 of 1955)
(4) The Essential Commodities (Special Provisions) Act, 1981 (Act 18 of 1981); and
(5) The Prevention of Corruption Act, 1988 (Act 49 of 1988) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## [శాసన నిర్మాణ విభాగము]

న్యూఢిల్లీ, 16 డిసెంబరు, 1991/21 అగ్రహాయన 1913 శక.

ఈ క్రింది చట్టములు అనగా:-

(1) ది అఫిషియల్ సీక్రెట్స్ యాక్టు, 1923 (1923 లోని 19వ చట్టము).
(2) ది స్పెషల్ మ్యారేజ్ యాక్టు, 1954 (1954 లోని 43వ చట్టము).
(3) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ యాక్టు, 1955 (1955 లోని 10వ చట్టము).
(4) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ (స్పెషల్ ప్రొవిజన్స్) యాక్టు, 1981 (1981 లోని 18వ చట్టము); మరియు
(5) ది ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ యాక్టు, 1988 (1988 లోని 49వ చట్టము) ల

యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# అవినీతి నివారణ చట్టము, 1988.

(1988 లోని 49వ చట్టము)

(9 సెప్టెంబరు, 1988)

అవినీతి నివారణకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుటకును అందుకు సంబంధించిన విషయముల కొరకును అయిన చట్టము.

భారత గణరాజ్యముయొక్క ముప్పది తొమ్మిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయనైనది.

## అధ్యాయము I.

## ప్రారంభిక.

1. (1) ఈ చట్టమును అవినీతి నివారణ చట్టము, 1988 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారతదేశమునకు విస్తరించును. ఇది భారతదేశము వెలుపలనున్న భారతదేశ పౌరులందరికి కూడ వర్తించును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) "ఎన్నిక" అనగా ఏ విధముగా జరిగినప్పటికినీ, ఏదేని శాసనము క్రింద పార్లమెంటుయొక్క లేక ఏదేని శాసనమండలి, స్థానిక ప్రాధికార సంస్థ లేక ఇతర పబ్లికు ప్రాధికార సంస్థయొక్క సభ్యుల ఎంపిక నిమిత్తము జరిగిన ఏదేని ఎన్నిక అని అర్థము;

(బీ) "పబ్లికు కర్తవ్యము" అనగా ఏ కర్తవ్య నిర్వహణలో రాజ్యమునకు, ప్రజలకు, లేక మొత్తము సమాజమునకు హితముకలదో ఆ కర్తవ్యము అని అర్థము;

<u>విశదీకరణము</u>:- ఈ ఖండములో "రాజ్యము" అను పదపరిధియందు కేంద్ర, ప్రొవిన్షియల్, లేక రాజ్య చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించిన నిగమము (కార్పొరేషను) లేదా ప్రభుత్వమునకు చెందిన లేక ప్రభుత్వ నియంత్రణలోనున్న, లేక ప్రభుత్వము నుండి సహాయము పొందుచున్న ప్రాధికార సంస్థ లేక నికాయము లేదా కంపెనీల చట్టము, 1956 యొక్క 617వ పరిచ్ఛేదములో నిర్వచించినట్లుగా ప్రభుత్వ కంపెనీ చేరియుండును. 1956లో 1.

(సీ) "పబ్లికు సేవకుడు" అనగా-

(i) ప్రభుత్వ సేవలోనున్న లేక ప్రభుత్వము నుండి వేతనము పొందుచున్న లేక ఏదేని పబ్లికు కర్తవ్యమును నిర్వర్తించినందుకు ఫీజు రూపంలోగాని కమీషను రూపంలోగాని ప్రభుత్వము నుండి ప్రతిమూల్యము పొందుచున్న ఎవరేని వ్యక్తి;

(ii) స్థానిక ప్రాధికార సంస్థ సేవలో నున్న లేక దాని నుండి వేతనము పొందుచున్న ఎవరేని వ్యక్తి;

(iii) కేంద్ర, ప్రొవిన్షియల్, లేక రాజ్య చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించిన నిగమము (కార్పొరేషను) యొక్క లేదా ప్రభుత్వమునకు చెందిన లేక ప్రభుత్వ నియంత్రణలోనున్న లేక ప్రభుత్వము నుండి సహాయము పొందుచున్న ప్రాధికార సంస్థలేక నికాయముయొక్క లేదా కంపెనీల చట్టము, 1956 యొక్క 617వ పరిచ్ఛేదములో నిర్వచించినట్లుగా ప్రభుత్వ కంపెనీయొక్క సేవలోనున్న, లేక దాని నుండి వేతనము పొందుచున్న ఎవరేని వ్యక్తి; 1956లో 1.

(iv) తాను ఒక్కడుగనే గాని ఏదేని వ్యక్తుల నికాయపు సభ్యుడుగాగాని ఏవేని న్యాయ నిర్ణయ విధులను నిర్వర్తించుటకు శాసనము క్రింద అధికారము పొందిన ఎవరేని వ్యక్తితోసహా ఎవరేని న్యాయాధీశుడు;

(v) న్యాయస్థానము నియమించిన సమాపకుడు, రిసీవరు, లేక కమీషనరుతోసహా న్యాయపాలనకు సంబంధించి ఏదేని కర్తవ్యమును నిర్వర్తించుటక్కై, అట్టి న్యాయస్థానము ప్రాధికారమొసగిన ఎవరేని వ్యక్తి;

(vi) న్యాయస్థానముగాని లేక సమర్థ పబ్లికు ప్రాధికార సంస్థగాని, ఏదేని వ్యాజ్యమును లేక విషయమును నిర్ణయముకొరకు లేక నివేదికకొరకు, ఏ మధ్యవర్తికి లేక ఇతర వ్యక్తికి నిర్దేశించినదో ఆ మధ్యవర్తి లేక ఇతర వ్యక్తి;

(vii) తానువున్న పదవినిబట్టి ఎన్నికల జాబితాను తయారుచేయుటకు, ప్రచురించుటకు, నిర్వహించుటకు, లేక పునరీక్షించుటకు లేదా ఎన్నికనుగాని ఎన్నికలో భాగమునుగాని జరుపుటకు అధికారముపొందిన ఎవరేని వ్యక్తి;

(viii) తానువున్న పదవినిబట్టి ఏదేని పబ్లికు కర్తవ్యమును నిర్వర్తించుటకు ప్రాధికారముగల లేక నిర్వర్తించవలసియున్న ఎవరేని వ్యక్తి;

(ix) వ్యవసాయక, పారిశ్రామిక, వ్యాపార లేక బ్యాంకింగు కార్యకలాపములు సాగించుచుండి, కేంద్ర ప్రభుత్వము నుండి లేక రాజ్య ప్రభుత్వము నుండి లేక కేంద్ర, ప్రొవిన్షియల్, లేక రాజ్య చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించిన ఏదేని నిగమము (కార్పొరేషను) నుండి, లేదా ప్రభుత్వమునకు చెందిన లేక ప్రభుత్వ నియంత్రణలోనున్న లేక ప్రభుత్వము నుండి సహాయము పొందుచున్న ఏదేని ప్రాధికార సంస్థ లేక నికాయము నుండి లేదా కంపెనీల చట్టము, 1956 యొక్క 617వ పరిచ్ఛేదములో నిర్వచించినట్లుగా ప్రభుత్వ కంపెనీ నుండి ఆర్థిక సహాయము పొందుచున్న లేక పొందియుండిన, రిజిస్ట్రీకృత సహకార సంఘముయొక్క అధ్యక్షుడుగా, కార్యదర్శిగా, లేక ఇతర కార్యనిర్వాహకుడుగానున్న ఎవరేని వ్యక్తి;

(x) ఏ పేరుతో పిలువబడినప్పటికిని, ఏదేని సర్వీసు కమీషను లేక బోర్డు యొక్క ఛైర్మనుగా, సభ్యుడుగా లేక ఉద్యోగస్థుడుగానున్న, లేదా అట్టి కమీషను లేక బోర్డు తరఫున ఏదేని పరీక్షను నిర్వహించుటక్కై లేక ఏదేని *ఎంపిక చేయుటక్కై, అట్టి కమీషను, లేక బోర్డు నియమించిన ఏదేని ఎంపిక (సెలెక్షను) కమిటీ సభ్యుడుగానున్న ఎవరేని వ్యక్తి;

(xi) ఏదేని విశ్వవిద్యాలయముయొక్క వైస్-ఛాన్సెలరుగా లేక ఏదేని పాలక మండలి సభ్యుడుగా, ప్రొఫెసరుగా, రీడరుగా, లెక్చరరుగా లేక ఏ పదవీనామముతో పిలువబడినప్పటికినీ ఎవరేని ఇతర అధ్యాపకుడుగా లేక ఉద్యోగస్థుడుగానున్న ఎవరేని వ్యక్తి, మరియు పరీక్షలు జరుపుటకు లేక నిర్వహించుటకు సంబంధించి విశ్వవిద్యాలయముగాని ఏదేని ఇతర పబ్లికు ప్రాధికార సంస్థగాని ఎవరి సేవలను వినియోగించుకొనినదో అట్టి ఎవరేని వ్యక్తి;

(xii) కేంద్ర ప్రభుత్వము నుండి, లేక ఏదేని రాజ్యప్రభుత్వము నుండి లేక స్థానిక లేక ఇతర పబ్లికు ప్రాధికార సంస్థ నుండి ఏదేని ఆర్థిక సహాయము పొందుచున్న లేక పొందియుండిన, ఏ రీతిగ స్థాపించినదైనను ఏదేని విద్యా, వైజ్ఞానిక, సాంఘిక, సాంస్కృతిక లేక ఇతర సంస్థయొక్క కార్యనిర్వాహకుడుగా లేక ఉద్యోగస్థుడుగానున్న ఎవరేని వ్యక్తి

అని అర్థము.

<u>విశదీకరణము 1</u>:- పై ఉపఖండములలో దేనికిక్రిందికైనను వచ్చు వ్యక్తులు, వారిని ప్రభుత్వము నియమించినను, నియమించకున్నను పబ్లికు సేవకులగుదురు.

<u>విశదీకరణము</u> 2:- "పబ్లికు సేవకుడు" అను పదములు ఎక్కడవచ్చినను, పబ్లికు సేవకుని స్థానములో ఉండుటకు అతనికిగల హక్కులో ఏ విధమైన శాసనిక లోపము ఉన్నప్పటికిని, అట్టి స్థానములో వాస్తవముగానున్న ప్రతి వ్యక్తి అని అర్థము చేసుకొనవలెను.

## <u>అధ్యాయము 2.</u>

## <u>ప్రత్యేక న్యాయాధీశుల నియామకము.</u>

ప్రత్యేక న్యాయాధీశులను నియమించు అధికారము.

3. (1) కేంద్ర ప్రభుత్వము లేక రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచునట్టి ప్రాంతము లేక ప్రాంతముల కొరకు లేక అట్టి కేసుల లేక కేసుల వర్గముకొరకు ఆవశ్యకమగునంత మంది ప్రత్యేక న్యాయాధీశులను ఈ క్రింది అపరాధముల విచారణ జరుపుటకుగాను నియమించవచ్చును, అవేవనగా:-

(ఏ) ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధము; మరియు

(బీ) ఖండము (ఏ)లో నిర్దిష్టపరచిన అపరాధములలో దేనినైనను చేయుటకు ఏదేని కుట్రపన్నుట; లేక దానిని చేయుటకు ప్రయత్నించుట లేక ఏదేని దుష్ప్రేరణ చేయుట.

(2) ఏ వ్యక్తియు, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 క్రింద సెషన్సు న్యాయాధీశుడుగా గాని, అదనపు సెషన్సు న్యాయాధీశుడుగా గాని సహాయక సెషన్సు న్యాయాధీశుడుగా గాని ఉన్ననే తప్ప లేక ఉండియున్ననే తప్ప ఈ చట్టము క్రింద ప్రత్యేక న్యాయాధీశునిగా నియమించుటకు అర్హుడుకాడు. 1974లో 2.

ప్రత్యేక న్యాయాధీశులు విచారణ జరుపదగు కేసులు. 1974లో 2.

4 (1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో గాని, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములోగాని ఏమి ఉన్నప్పటికిని, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన అపరాధములను ప్రత్యేక న్యాయాధీశులు మాత్రమే విచారణ జరుపవలెను.

(2) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన ప్రతి అపరాధమును, అది ఏ ప్రాంతములో జరిగినదో ఆ ప్రాంతపు ప్రత్యేక న్యాయాధీశుడు గాని, సందర్భానుసారముగా, ఆ కేసుకొరకు నియమించిన ప్రత్యేక న్యాయాధీశుడు గాని, లేక అట్టి ప్రాంతమునకు ఒకరి కంటె ఎక్కువ మంది ప్రత్యేక న్యాయాధీశులు ఉన్నయెడల వారిలో నుండి ఈ విషయమున కేంద్ర ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి న్యాయాధీశుడుగాని విచారణ జరుపవలెను.

(3) ఏదేని కేసు విచారణ జరుపుచున్నప్పుడు ప్రత్యేక న్యాయాధీశుడు, 3వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచినదికానట్టిదియు నిందితునిపై అదే విచారణలో క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 క్రింద ఆరోపించదగినట్టిదియు అగు అపరాధమును గురించి కూడ విచారణ జరుపవచ్చును. 1974లో 2.

(4) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ప్రత్యేక న్యాయాధీశుడు ఆచరణ సాధ్యమైనంత వరకు అపరాధ విచారణను అనుదినము జరుపవలెను. 1974లో 2.

ప్రత్యేక న్యాయాధీశుని ప్రక్రియ మరియు అధికారములు. 1974లో 2.

5. (1) ప్రత్యేక న్యాయాధీశుడు, నిందితుని విచారణకొరకు తనకు అప్పగించ కున్నను అపరాధములను సంజ్ఞానము చేయవచ్చును, మరియు నిందితులను విచారణ జరుపుటలో, మేజిస్ట్రేట్లచే వారంటు కేసుల విచారణకొరకు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 ద్వారా విహితపరచిన ప్రక్రియనే అనుసరించవలెను.

(2) ప్రత్యేక న్యాయాధీశుడు, ఒక అపరాధముతో ప్రత్యక్షముగాగాని, పరోక్షముగాగాని సంబంధము లేక ప్రమేయము కలిగియున్నాడని భావింపబడు ఏ వ్యక్తి సాక్ష్యమునైనను పొందు దృష్టితో, అట్టి వ్యక్తిని, ఆ అపరాధమునకును దానిని చేయుటలో కర్తగాగాని, దుష్ప్రేరకుడుగాని సంబంధము ఉన్న ప్రతి ఇతర వ్యక్తికిని సంబంధించిన పరిస్థితులన్నింటిని అతడు ఎరిగియున్నంతమేరకు సంపూర్ణముగాను యాదార్థముగాను వెల్లడించవలెనను షరతుపై క్షమింపజూపవచ్చును. అట్టి

1974లో 2. ఏదేని క్షమాదానమును, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 308వ పరిచ్ఛేదములోని (1) నుండి (5) వరకు గల ఉపపరిచ్ఛేదముల నిమిత్తము ఆ స్మృతి యొక్క 307వ పరిచ్ఛేదము క్రింద క్షమింపజూపినట్లుగనే భావించవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2)లో నిబంధించినట్లు తప్ప,

1974లో 2. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనలు, అవి ఈ చట్టమునకు అననుగుణముగా లేనంతమేరకు ప్రత్యేక న్యాయాధీశుని సమక్షమునగల చర్యలకు వర్తించును. సదరు నిబంధనల నిమిత్తము, ప్రత్యేక న్యాయాధీశుని న్యాయస్థానమును సెషను న్యాయస్థానముగా భావించవలెను, మరియు ప్రత్యేక న్యాయాధీశుని సమక్షమున అభియోగమును నడుపు వ్యక్తిని పబ్లికు ప్రాసిక్యూటరుగా భావించవలెను.

(4) ప్రత్యేకముగాను, ఉపపరిచ్ఛేదము (3)లోని నిబంధనల వ్యాపకతకు

1974లో 2. భంగము వాటిల్లకుండను, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 326వ మరియు 475వ పరిచ్ఛేదపు నిబంధనలు, అవి వీలైనంతమేరకు ప్రత్యేక న్యాయాధీశుని సమక్షమునగల చర్యలకు వర్తించును. సదరు నిబంధనల నిమిత్తము ప్రత్యేక న్యాయాధీశుడిని, మేజిస్ట్రేటుగా భావించవలెను.

(5) ప్రత్యేక న్యాయాధీశుడు, తాను దోషస్థాపనచేసిన ఎవరేని వ్యక్తికి, ఏ అపరాధమునకు అతనిపై దోషస్థాపనచేయుట జరిగినదో ఆ అపరాధమునకు శిక్ష విధించుటకుగాను శాసనానుమతిగల ఏదేని దండనోత్తరువును చేయవచ్చును.

(6) ప్రత్యేక న్యాయాధీశుడు, ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమును

1944లో 38వ అధ్యాదేశము. గురించి విచారణ జరుపుచున్నప్పుడు, క్రిమినలు శాసన సవరణ అధ్యాదేశము, 1944 క్రింద జిల్లా న్యాయాధీశుడు వినియోగించదగు అన్ని అధికారములను మరియు కృత్యములను వినియోగించవలెను.

సంక్షిప్తముగా విచారణ జరుపుటకు అధికారము.

6. (1) అవశ్యక వస్తువుల చట్టము, 1955 యొక్క పరిచ్ఛేదము 12-ఎ లోని ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన ఏదేని ప్రత్యేక ఉత్తరువునుగాని లేక ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఏ)లో నిర్దేశించిన ఉత్తరువును గాని ఉల్లంఘించుటకు సంబంధించి ఒక పబ్లికు సేవకుడు చేసినట్లు చెప్పబడిన, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన ఏదేని అపరాధమును గురించి ప్రత్యేక న్యాయాధీశుడు విచారణ జరుపునెడల, ఈ చట్టముయొక్క 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో, లేక క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 260వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, ప్రత్యేక న్యాయాధీశుడు ఆ అపరాధమును గురించి సంక్షిప్త పద్ధతిలో విచారణజరుపవలెను. సదరు స్మృతియొక్క పరిచ్ఛేదము 262 నుండి 265 వరకుగల (రెంటిని కలుపుకొని) నిబంధనలు, వీలైనంతమేరకు అట్టి విచారణకు వర్తించును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణలో ఏదేని దోషస్థాపన జరిగిన సందర్భములో ప్రత్యేక న్యాయాధీశుడు ఒక సంవత్సరమునకు మించని కాలవధికి కారావాస దండనోత్తరువు చేయుట శాసనసమ్మతమైయుండును:

అంతేకాక, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణ ప్రారంభమైనప్పుడు గాని జరుగుచున్నప్పుడుగాని కేసు స్వభావమునుబట్టి ఒక సంవత్సరమునకు మించిన

కాలావధికి కారావాస దండనోత్తరువు చేయవలసియుండునని లేక ఏదేని ఇతర కారణముపై ఆ కేసును సంక్షిప్తముగా విచారణ జరుపుట అవాంఛనీయమని ప్రత్యేక న్యాయాధీశునికి తోచినచో, ఆ ప్రత్యేక న్యాయాధీశుడు పక్షకారులను ఆకర్ణించిన మీదట ఆ మేరకు ఉత్తరువును రికార్డులో వ్రాసియుంచి అటుపిమ్మట, పరీక్షించిన ఎవరేని సాక్షులను తిరిగి పిలిపించి, మేజిస్ట్రేట్లచే వారంటు కేసుల విచారణకొరకు సదరు స్మృతిలో విహితపరచిన ప్రక్రియ ననుసరించి ఆ కేసును ఆకర్ణించుటకు, లేక పునరాకర్ణించుటకు ఉపక్రమించవలెను.

(2) ఈ చట్టములోగాని క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో గాని తద్విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికినీ, ప్రత్యేక న్యాయాధీశుడు, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్తముగా విచారణ జరిపి ఒక మాసమునకు మించని కారావాసదండన మరియు రెండు వేల రూపాయలకు మించని జుర్మానా విధించిన ఏ కేసులోనైనను, అట్టి దండనకు అదనముగా సదరు స్మృతియొక్క 452వ పరిచ్ఛేదము క్రింద ఏదేని ఉత్తరువును చేసినను చేయకున్నను, దోషస్థాపన జరిగిన వ్యక్తి అపీలు చేసుకొనుటకు వీలు ఉండదు, కాని ప్రత్యేక న్యాయాధీశుడు పైన చెప్పిన పరిమితులకు మించి ఏదేని దండనోత్తరువును చేసినయెడల అపీలు ఉండును. 1974లో 2.

## అధ్యాయము 3.

## అపరాధములు మరియు శాస్తులు.

*పబ్లికు సేవకుడు ఆధికారిక కార్యము విషయమున శాసనవిహిత ప్రతిమూల్యము కానట్టి పారితోషికమును తీసికొనుట.*

7. పబ్లికు సేవకుడైయుండి, లేక అగుదుననుకొనుచుండి ఏదేని ఆధికారిక కార్యమును చేయుటకుగాని చేయకుండమానుకొనుటకుగాని తన ఆధికారిక కృత్యముల నిర్వహణలో ఏ వ్యక్తిపట్లనైనను ఏదేని అనుకూలతను లేక ప్రతికూలతను చూపుటకు గాని చూపకుండ మానుకొనుటకుగాని కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్యప్రభుత్వము లేక పార్లమెంటు లేక ఏదేని రాజ్య విధాన మండలి మూలముగనైనను, 2వ పరిచ్ఛేదము యొక్క ఖండము (సి)లో నిర్దేశించిన ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ, నిగమము (కార్పొరేషను), లేక ప్రభుత్వ కంపెనీమూలముగనైనను, పేరుతోగాని, ఇతర విధముగ గాని ఎవరేని పబ్లికు సేవకుని మూలముగనైనను, ఎవరేని వ్యక్తికి ఏదేని ఉపకారము లేక అపకారము చేయుటకుగాని చేయ ప్రయత్నించుటకుగాని ప్రేరణముగ లేక బహుమానముగా ఏ వ్యక్తి నుండియైనను తనకొరకుగాని ఎవరేని ఇతర వ్యక్తికొరకు గాని, ఏ విధమైనదైనను శాసన విహిత ప్రతిమూల్యముకానట్టి ఏదేని పారితోషికమును స్వీకరించు, లేక పొందు, లేక స్వీకరించుటకు అంగీకరించు లేక పొందుటకు ప్రయత్నించువారెవరైనను ఆరు మాసములకు తక్కువ కాకుండ అయితే ఐదు సంవత్సరములదాక ఉండగల కారావాసముతో శిక్షింపబడగియుందురు మరియు జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

<u>విశదీకరణములు</u>:- (ఏ) "పబ్లికు సేవకుడనగుదుననుకొనుచుండి" ఒక వ్యక్తి తానొక పదవిలో ఉందుననుకొనక, తాను ఆ పదవిలో ఉండబోవుచున్నాననియు, అప్పుడు తాను వారికి ఉపకారము చేయుదుననియు ఇతరులను మోసముతో విశ్వసింప జేసి వారి నుండి పారితోషికమును పొందినచో, అతడు దగాచేసినవాడు కావచ్చును, కాని అతడు ఈ పరిచ్ఛేదములో నిర్వచించిన అపరాధమును చేసినవాడుకాడు.

(బి) "పారితోషికము":- "పారితోషికము" అను పదము, ధనరూప పారితోషికములకుగాని, డబ్బు రూపమున అంచనా కట్టనగు పారితోషికములకుగాని పరిమితము కాదు.

(సి) "శాసన విహిత ప్రతిమూల్యము":- "శాసన విహిత ప్రతిమూల్యము" అను పదబంధము ఒక పబ్లికు సేవకుడు శాసనసమ్మతముగా *అధ్యర్థించవదగు

*డిమాండుచేయదగు/కోరదగు

ప్రతిమూల్యమునకు పరిమితముకాదు. కాని దాని పరిధియందు, అతడు సేవచేయుచున్న ప్రభుత్వముగాని, లేక వ్యవస్థగాని స్వీకరించవచ్చునని అతనికి అనుజ్ఞ నొసగిన ప్రతిమూల్యములన్నియు చేరియుండును.

(డీ) "చేయుటకు ప్రేరణ, లేక బహుమానము" తాను చేయుటకు ఉద్దేశించని లేక చేయగల స్థితిలోలేని లేక చేయనట్టి దానిని దేనినైనను చేయుటకు ప్రేరణముగ లేక బహుమానముగ పారితోషికమును తీసుకొను వ్యక్తి ఈ పదబంధపరిధిలోనికి వచ్చును.

(ఈ) ఒక పబ్లికు సేవకుడు ప్రభుత్వమువద్ద తనకుగల పలుకుబడి వలన ఒక వ్యక్తికి బిరుదు లభించినదని ఆ వ్యక్తిని మభ్యపెట్టి, ఆ ఉపకారమునకై ఆ వ్యక్తి తనకు డబ్బునుగాని ఏదేని ఇతర పారితోషికమునుగాని బహూకరించునట్లు చేసినయెడల, ఆ పబ్లికు సేవకుడు ఈ పరిచ్ఛేదము క్రింద అపరాధమును చేసినవాడగును.

అవినీతికరమైన, లేక శాసన విరుద్ధమైన పద్ధతుల ద్వారా ఒక పబ్లికు సేవకునిపై పలుకుబడినుపయోగించుటకు పారితోషికమును తీసికొనుట.

8. అవినీతికరమైన, లేక శాసనవిరుద్ధమైన పద్ధతుల ద్వారా, పేర్కొనిగాని ఇతర విధముగగాని ఎవరేని పబ్లికు సేవకునిచే ఏదేని అధికారిక కార్యమును చేయించుటకు లేక చేయకుండ మాన్పించుటకుగాని, అట్టి పబ్లికు సేవకుడుగా అతని అధికారిక కృత్యముల నిర్వహణలో ఏ వ్యక్తిపట్లనైనను ఏదేని అనుకూలతను లేక ప్రతికూలతను చూపింపజేయుటకుగాని, కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వము లేక పార్లమెంటు లేక ఏదేని రాజ్య విధాన మండలి మూలముగనైనను, 2వ పరిచ్ఛేదపు ఖండము (సీ)లో నిర్దేశించిన ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ, నిగమము (కార్పొరేషను) లేక ప్రభుత్వ కంపెనీ మూలముగనైనను, పేర్కొనిగాని, ఇతర విధముగగాని ఎవరేని పబ్లికు సేవకుని మూలముగనైనను ఎవరేని వ్యక్తికి ఏదేని ఉపకారము, లేక అపకారమ చేయించుటకు లేక చేయించ ప్రయత్నించుటకుగాని ప్రేరణముగ లేక బహుమానముగా ఏ వ్యక్తి నుండియైనను, తనకొరకుగాని ఎవరేని ఇతర వ్యక్తికొరకుగాని ఏ విధమైనదైనను ఏదేని పారితోషికమును స్వీకరించు, లేక పొందు లేక స్వీకరించుటకు అంగీకరించు లేక పొందుటకు ప్రయత్నించు వారెవరైనను, ఆరుమాసములకు తక్కువకాకుండ అయితే ఐదు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడగియుండురు మరియు జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

పబ్లికు సేవకునిపై తన పలుకుబడిని వినియోగించుటకు పారితోషికమును తీసికొనుట.

9. తన పలుకుబడిని వినియోగించుట ద్వారా పేర్కొనిగాని ఇతర విధముగాగానీ ఎవరేని పబ్లికు సేవకునిచే, ఏదేని అధికారిక కార్యమును చేయించుటకు లేక చేయకుండ మాన్పించుటకుగాని అట్టి పబ్లికు సేవకుడుగా అతని అధికారిక కృత్యముల నిర్వహణలో ఏ వ్యక్తిపట్లనైనను ఏదేని అనుకూలతను లేక ప్రతికూలతను చూపింపజేయుటకుగాని కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్యప్రభుత్వము లేక పార్లమెంటు లేక ఏదేని రాజ్య విధాన మండలి మూలముగనైనను, 2వ పరిచ్ఛేదపు ఖండము (సీ)లో నిర్దేశించిన ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ, నిగమము (కార్పొరేషను) లేక ప్రభుత్వ కంపెనీ మూలముగనైనను, పేర్కొనిగాని, ఇతర విధముగగాని ఎవరేని పబ్లికు సేవకుని మూలముగనైనను ఎవరేని వ్యక్తికి ఏదేని ఉపకారము లేక అపకారము చేయించుటకు లేక చేయించ ప్రయత్నించుటకుగాని ప్రేరణముగ లేక బహుమానముగ ఏ వ్యక్తి నుండియైనను, తన కొరకుగాని లేక ఎవరేని ఇతర వ్యక్తికొరకుగాని ఏ విధమైనదైనను ఏదేని పారితోషికమును స్వీకరించు, లేక పొందు లేక స్వీకరించుటకు అంగీకరించు లేక పొందుటకు ప్రయత్నించు వారెవరైనను, ఆరు మాసములకు తక్కువ కాకుండ అయితే ఐదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడగియుండురు. మరియు జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

పబ్లికు సేవకుడు 8వ లేక 9వ పరిచ్ఛేదములలో నిర్వచించిన అపరాధములను దుష్ప్రేరణ చేసినందుకు శిక్ష.

10. 8వ పరిచ్ఛేదములోగాని, 9వ పరిచ్ఛేదములోగాని నిర్వచించిన అపరాధములలో ఏదైనను ఎవరి విషయమున జరిగినదో అతడు ఒక పబ్లికు సేవకుడైయుండి, ఆ అపరాధమును దుష్ప్రేరణ చేసినయెడల, ఆ దుష్ప్రేరణ పరిణామముగా ఆ అపరాధము జరిగినను జరుగకున్నను, అతడు ఆరుమాసములకు తక్కువ కాకుండ అయితే ఐదు

సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును మరియు జుర్మానాకు కూడా పాత్రుడగును.

పబ్లికు సేవకుడు తాను జరుపు చర్యతో లేక కార్యకలాపముతో ప్రమేయముగల వ్యక్తి నుండి ప్రతిఫలము లేకుండ విలువ గల వస్తువును పొందుట.

11. ఒక పబ్లికు సేవకుడుగా వుండి, అట్టి పబ్లికు సేవకుడుగా తాను జరిపిన, లేక జరుపనున్న ఏదేని చర్యతో లేక కార్యకలాపముతో ప్రమేయముగాని తన యొక్క లేక తాను అధీనస్థుడైయున్న ఎవరేని పబ్లికు సేవకునియొక్క అధికారిక కృత్యములతో ఏదేని సంబంధముగాని కలిగియుండినట్లు, లేక కలిగియున్నట్లు, లేక కలిగియుండ బోవునట్లు తనకు తెలిసియున్నట్టి ఏ వ్యక్తి నుండియైనను, లేక అట్లు ప్రమేయము కలిగియున్న వ్యక్తియొక్క హితాభిలాషియైయున్నట్లు, లేక అతనితో బంధుత్వము కలిగియున్నట్లు తనకు తెలిసియున్నట్టి ఎవరేని వ్యక్తి నుండి ప్రతిఫలము లేకుండ లేక తగినంతదికానిదని తనకు తెలిసియున్నట్టి ప్రతిఫలమునకుగాను, ఏదేని విలువగల వస్తువును తన కొరకుగాని, ఎవరేని ఇతర వ్యక్తికొరకుగాని స్వీకరించు లేక పొందు లేక స్వీకరించుటకు అంగీకరించు లేక పొందుటకు ప్రయత్నించు వారెవరైనను, ఆరు మాసములకు తక్కువ కాకుండ అయితే, ఐదు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుందురు మరియు జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

7వ లేక 11వ పరిచ్ఛేదములో నిర్వచించిన అపరాధములను దుష్ప్రేరణ చేసినందుకు శిక్ష.

12. 7వ పరిచ్ఛేదము లేక 11వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమునకై దుష్ప్రేరణచేయు వారెవరైనను, ఆ దుష్ప్రేరణ పరిణామముగా ఆ అపరాధము జరిగినను, జరుగకున్నను ఆరు మాసములకు తక్కువ కాకుండ అయితే, ఐదు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుందురు మరియు జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

పబ్లికు సేవకునిచే ఆపరాధిక దుర్వర్తన.

13. (1) ఒక పబ్లికు సేవకుడు—

(ఏ) 7వ పరిచ్ఛేదములో పేర్కొనినట్లు ప్రేరణముగ, లేక బహుమానముగ ఎవరేని వ్యక్తి నుండి తన కొరకుగాని, ఎవరేని ఇతర వ్యక్తికొరకు గాని శాసనవిహిత ప్రతిమూల్యముకానట్టి ఏదేని పారితోషికమును పరిపాటిగా స్వీకరించుచో లేక పొందుచో లేక స్వీకరించుటకు అంగీకరించుచో లేక పొందుటకు ప్రయత్నించుచో; లేక

(బీ) తాను జరిపిన, లేక జరుపనున్న ఏదేని చర్యతో, లేక కార్య కలాపముతో ప్రమేయము కలిగి ఉండినాడని, లేక ఉన్నాడని లేక బహుశః ఉండగలడని, లేక తన యొక్క లేక తాను అధీనస్థుడైయున్న ఎవరేని పబ్లికు సేవకునియొక్క అధికారిక కృత్యములతో ఏదేని సంబంధము కలిగియున్నాడని తనకు తెలిసియున్నట్టి ఏ వ్యక్తినుండియైనను, లేక అట్లు ప్రమేయము కలిగియున్న వ్యక్తియొక్క హితాభిలాషి యని లేక అతని బంధువని తనకు తెలిసియున్నట్టి ఏ వ్యక్తినుండియైనను ప్రతిఫలము లేకుండ లేక తగినంతదికానిదని తనకు తెలిసియున్నట్టి ప్రతిఫలమునకుగాను ఏదేని విలువగల వస్తువును తనకొరకుగాని ఎవరేని ఇతర వ్యక్తికొరకుగాని పరిపాటిగా స్వీకరించుచో లేక పొందుచో లేక స్వీకరించుటకు అంగీకరించుచో లేక పొందుటకు ప్రయత్నించుచో; లేక

(సీ) పబ్లికు సేవకుడిగా తనకు అప్పగించిన, లేక తన నియంత్రణలోనున్న ఏదేని ఆస్తిని నిజాయితీ లేకుండగాని, కపటముతోగాని, దుర్వినియోగము చేయుచో లేక అన్యథా సొంతము చేసికొనినచో లేదా ఎవరేని ఇతర వ్యక్తిని అట్లు చేయనిచ్చినచో, లేక

(డీ) (i) అవినీతికరమైన లేక శాసనవిరుద్ధమైన పద్ధతుల ద్వారా తన కొరకైనను, ఎవరేని ఇతర వ్యక్తి కొరకైనను ఏదేని విలువగల వస్తువును లేక ధనరూపమైన అనుకూల్యమును పొందుచో; లేక

(ii) పబ్లికు సేవకుడుగా తన పదవిని దురుపయోగము చేయుచు, తన కొరకైనను ఎవరేని ఇతర వ్యక్తి కొరకైనను ఏదేని విలువగల వస్తువును లేక ధనరూపమైన అనుకూల్యమును పొందుచో; లేక

(iii) పబ్లిక్కు సేవకుడుగా పదవియందుండి ప్రజా హితమేదియు లేకుండ ఎవరేని వ్యక్తికొరకు ఏదేని విలువగల వస్తువును లేక ధనరూపమైన అనుకూల్యమును పొందుచో; లేక

(ఈ) ఎల్లరూ ఎరిగిన తన ఆదాయపు వనరులతో పొంతన లేకుండ అధికముగానున్న ధనరూపమైన మూల వనరులుగాని, ఆస్తిగాని సంతృప్తికరముగా లెక్కచూపలేని విధముగా తన స్వాధీనములో తన తరపున ఎవరేని వ్యక్తి స్వాధీనములో ఉన్నచో లేదా తన పదవీ కాలావధిలో ఎప్పుడైనను ఉండియుండినచో,

అపరాధిక దుర్వర్తనాపరాధమును చేసినట్లు చెప్పనగును.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, "ఎల్లరూ ఎరిగిన ఆదాయపు వనరులు" అనగా ఏదేని శాసనసమ్మతమైన వనరు నుండి పొందియుండి, అట్లు పొందినట్లు, తత్సమయమున పబ్లిక్కు సేవకునికి వర్తింపదగు ఏదేని శాసనముయొక్క నిబంధనలు, నియమావళి, లేక ఉత్తరువులననుసరించి, తెలిపిన ఆదాయము అని అర్థము.

(2) అపరాధిక దుర్వర్తనాపరాధమును చేసిన ఏ పబ్లిక్కు సేవకుడైనను, ఒక సంవత్సరమునకు తక్కువకాకుండ అయితే ఏడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును మరియు జుర్మానాకు కూడ పాత్రుడగును.

పరిచ్ఛేదములు 8, 9 మరియు 12ల క్రింద అపరాధమును పరిపాటిగా చేయుట.

14. (ఏ) 8వ పరిచ్ఛేదము క్రింద లేక 9వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు అపరాధమును; లేక

(బీ) 12వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు అపరాధమును;

పరిపాటిగాచేయు వారెవరైనను రెండు సంవత్సరములకు తక్కువకాకుండ, అయితే ఏడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుందురు మరియు జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

ప్రయత్నము చేసినందుకు శిక్ష.

15. 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సీ) లేక ఖండము (డీ)లో నిర్దేశించిన అపరాధమును చేయుటకు ప్రయత్నించు వారెవరైనను మూడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతోను, జుర్మానాతోను శిక్షింపదగియుందురు.

జుర్మానాను నియతము చేయుటకు పరిగణనలోనికి తీసుకొనవలసిన విషయములు.

16. 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రిందగాని 14వ పరిచ్ఛేదము క్రిందగాని జుర్మానాతో శిక్ష విధించినయెడల, అట్టి జుర్మానా మొత్తమును నియతము చేయుటలో, నిందితుడు అపరాధమును చేయుట ద్వారా పొందిన ఆస్తి ఏదేని ఉన్నచో దాని మొత్తమును, లేక విలువను, లేదా 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఈ)లో నిర్దేశించిన అపరాధమునకై దోషస్థాపన జరిగినయెడల, ఆ ఖండములో నిర్దేశించియుండి, నిందితుడు సంతృప్తికరముగా లెక్కచూపలేని ధనరూపమైన మూలవనరులను లేక ఆస్తిని న్యాయస్థానము పరిగణనలోనికి తీసికొనవలెను.

## <u>అధ్యాయము 4.</u>

## <u>ఈ చట్టము క్రింది కేసులలో దర్యాప్తు.</u>

దర్యాప్తు చేయుటకు ప్రాధికారము గల వ్యక్తులు. 1974లో 2.

17. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ,-

(ఏ) ఢిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది విషయములో, పోలీసు ఇనస్పెక్టరు కంటె తక్కువ హోదాగల;

(బి) బొంబాయి, కలకత్తా, మద్రాసు మరియు అహమ్మదాబాదు మహానగర ప్రాంతములలోను, మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆ విధముగా అధిసూచించిన ఏదేని ఇతర మహానగర ప్రాంతములోను, అసిస్టెంటు పోలీసు కమీషనరు కంటె తక్కువ హోదాగల;

(సి) ఇతర చోట్ల డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు కంటె లేక దానికి సమానమైన హోదాగల పోలీసు అధికారి కంటె తక్కువ హోదాగల;

ఏ పోలీసు అధికారియైనను, ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమును గూర్చి, మహానగర మేజిస్ట్రేటు లేక సందర్భానుసారముగా, మొదటి తరగతి మేజిస్ట్రేటు ఉత్తరువు లేకుండ దర్యాప్తు జరుపరాదు లేక అందుకొరకై వారెంటు లేకుండా ఎట్టి అరెస్టు చేయరాదు:

అయితే, రాజ్యప్రభుత్వము సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, పోలీసు ఇనస్పెక్టరు కంటె తక్కువకాని హోదాగల ఎవరేని పోలీసు అధికారికి ఈ విషయమున ప్రాధికారమొసగినచో, అతడు కూడా మహానగర మేజిస్ట్రేటు లేక సందర్భానుసారముగా, మొదటి తరగతి మేజిస్ట్రేటు ఉత్తరువు లేకుండ అట్టి ఏదేని అపరాధమును గూర్చి దర్యాప్తు జరుపవచ్చును, లేక అందు కొరకై వారెంటు లేకుండ అరెస్టు చేయవచ్చును:

అంతేకాక, 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఈ)లో నిర్దేశించిన అపరాధమును గూర్చి, పోలీసు సూపరింటెండెంటు కంటె తక్కువకాని హోదాగల పోలీసు అధికారియొక్క ఉత్తరువు లేకుండ దర్యాప్తు జరుపరాదు.

18. పోలీసు అధికారికి 17వ పరిచ్ఛేదము క్రింద ఏ అపరాధమును దర్యాప్తు జరుపుటకై అధికారము కలదో అట్టి ఏదేని అపరాధము చేయబడినట్లు అందిన సమాచారమునుబట్టిగాని, అన్యథాగాని అతనికి అనుమానించుటకు కారణమున్నచో, అట్టి అపరాధమును గూర్చి దర్యాప్తు, లేక పరిశీలన జరుపు నిమిత్తము ఏదేని బ్యాంకర్ల పుస్తకములను తనిఖీచేయుట ఆవశ్యకమని ఆ అధికారి తలచినచో, అపుడు, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, అట్టి అపరాధము చేసినట్లు అనుమానింపబడిన వ్యక్తియొక్క లేక అట్టి వ్యక్తితరఫున డబ్బుకలిగి ఉన్నాడని అనుమానించబడిన ఎవరేని ఇతర వ్యక్తియొక్క లెక్కలకు సంబంధించినంతమేరకు ఏదేని బ్యాంకర్ల పుస్తకములను అతడు తనిఖీచేసి వాటి నుండి సంబద్ధమైన నమోదులయొక్క ధ్రువీకృత నకళ్లను తీసికొనవచ్చును లేక తీయించవచ్చును; ఈ పరిచ్ఛేదము క్రింద తన అధికారములను వినియోగించుటలో ఆ పోలీసు అధికారితో ఆసంబంధిత బ్యాంకు సహకరించవలసి యుండును: బ్యాంకర్ల పుస్తకములను తనిఖీచేయు అధికారము.

అయితే, ఏ వ్యక్తి లెక్కలకు సంబంధించియైనను ఈ పరిచ్ఛేదము క్రింది ఏ అధికారమునుగాని, పోలీసు సూపరింటెండెంటు కంటె తక్కువ హోదాగల ఏ పోలీసు అధికారియైనను, పోలీసు సూపరింటెండెంటు హోదాగాని అపై హోదాగాని ఉన్న పోలీసు అధికారి ఈ విషయమున ప్రత్యేకముగా ప్రాధికార మిచ్చియున్ననే తప్ప, వినియోగించరాదు.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదములో, "బ్యాంకు" మరియు "బ్యాంకర్ల పుస్తకములు" అను పదబంధములు, బ్యాంకర్ల పుస్తకముల సాక్ష్యచట్టము, 1891లో ఆయా పదములకు ఒసగిన అర్థమునే కలిగియుండును. 1891లో 18.

## అధ్యాయము 5.

## అభియోగమునకు మంజూరీ మరియు, వివిధములైన ఇతర నిబంధనలు.

19. (1) పరిచ్ఛేదము 7, 10, 11, 13 మరియు 15ల క్రింద శిక్షింపదగినదై ఒక పబ్లికు సేవకుడు చేసినట్లు చెప్పబడినట్టి ఏ అపరాధమునుగాని- అభియోగమునకు పూర్వ మంజూరీ ఆవశ్యకము.

(ఏ) సంఘ వ్యవహారములకు సంబంధించి నియోగింపబడియుండి, కేంద్ర ప్రభుత్వముచే లేక కేంద్ర ప్రభుత్వపు మంజూరీతో తప్ప పదవినుండి తొలగింపరాని వ్యక్తి విషయములో ఆ ప్రభుత్వము యొక్క,

(బీ) రాజ్య వ్యవహారములకు సంబంధించి నియోగింపబడియుండి, రాజ్య ప్రభుత్వముచే, లేక రాజ్యప్రభుత్వపు మంజూరీతో తప్ప పదవినుండి తొలగింపరాని వ్యక్తి విషయములో, ఆ ప్రభుత్వముయొక్క,

(సీ) ఎవరేని ఇతర వ్యక్తి విషయములో అతనిని పదవినుండి తొలగించుటకు సమర్థతగల ప్రాధికారసంస్థయొక్క,

పూర్వ మంజూరీతో తప్ప, ఏ న్యాయస్థానమైనను, సంజ్ఞానము చేయరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద అవసరమైనట్టి పూర్వ మంజూరీని కేంద్ర ప్రభుత్వము ఈయవలెనా లేక రాజ్యప్రభుత్వము ఈయవలెనా లేక ఏదేని ఇతర ప్రాధికార సంస్థ ఈయవలెనా అను దానిని గూర్చి ఏ కారణమువలననైనను ఏదేని సందేహము కలుగునెడల, అపరాధము జరిగినట్లు చెప్పబడిన సమయమున ఆ పబ్లికు సేవకుడిని అతని పదవి నుండి తొలగించుటకు సమర్థతగలిగినట్టి ప్రభుత్వముగాని ప్రాధికార సంస్థగాని ఆ మంజూరీనీయవలెను.

(3) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ,—

(ఏ) ప్రత్యేక న్యాయాధీశుడు చేసిన నిశ్చయమును, దండనోత్తరువును, లేక ఉత్తరువును దేనినైనను ఉపపరిచ్ఛేదము (1) క్రింద అవసరమైన మంజూరీలేదను లేక అట్టి మంజూరీలో ఏదేని పొరపాటు, లోపము లేక క్రమరాహిత్యము ఉన్నదను కారణముపై,— తద్వారా వాస్తవముగా న్యాయము చేకూరలేదని అపీలు, ఖాయపరచు, లేక పునరీక్షణ న్యాయస్థానము అభిప్రాయపడిననే తప్ప, ఆ న్యాయస్థానము విపర్యస్థముచేయరాదు లేక మార్చరాదు.

(బీ) ఏ న్యాయస్థానముగాని, ఈ చట్టము క్రింది చర్యలను ప్రాధికారి ఒసగిన మంజూరీలోగల ఏదేని పొరపాటు, లోపము, లేక క్రమరాహిత్యము వలన న్యాయము చేకూరలేదని రుఢియైననే తప్ప,— అట్టి పొరపాటు, లోపము లేక క్రమరాహిత్యము ఉన్నదను కారణముపై నిలుపుదల చేయరాదు;

(సీ) ఏ న్యాయస్థానముగాని ఏదేని ఇతర కారణముపై ఈ చట్టము క్రింది చర్యలను నిలుపుదల చేయరాదు, మరియు ఏ న్యాయస్థానముగాని, ఏదేని పరిశీలన, విచారణ, అపీలు, లేక ఇతర చర్యలలో చేసిన ఏదేని వ్యాజ్యకాలీన ఉత్తరువుకు సంబంధించి పునరీక్షణాధికారములను వినియోగించరాదు.

(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద, అట్టి మంజూరీ లేనందునగాని, ఆ మంజూరీలో ఏదేని పొరపాటు, లోపము లేక క్రమరాహిత్యము వున్నందునగాని న్యాయము చేకూరలేదా లేక వమ్మైపోయినదా అను దానిని నిర్ధారణ చేయుటలో, ఆ చర్యలలోని అంతకు పూర్వపు ఏ దశలోనైనను ఆ ఆక్షేపణ చేయుటకు వీలుండెనా లేక చేయవలసియుండెనా అను సంగతిని న్యాయస్థానము దృష్టియందుంచుకొనవలెను.

<u>విశదీకరణము</u>:— ఈ పరిచ్ఛేదము నిమిత్తము,—

(ఏ) "పొరపాటు" అను పదపరిధియందు మంజూరీ నొసగుటకు ప్రాధికారికి గల సమర్థత చేరియుండును;

(బీ) అభియోగమునకు అవసరమైనట్టి మంజూరీలో అభియోగము నిర్దిష్ట ప్రాధికార సంస్థ ప్రేరణపై లేక నిర్దిష్ట వ్యక్తి మంజూరీతో తేబడవలెననుటను గూర్చిన లేక అటువంటి ఏదేనీ అవసరమును గూర్చిన నిర్దేశము చేరియుండును.

20. (1) 7వ పరిచ్ఛేదము లేక 11వ పరిచ్ఛేదము లేక 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1), యొక్క ఖండము (ఏ) లేక ఖండము (బీ) క్రింద శిక్షింపదగు అపరాధమునకు సంబంధించిన ఏదేని విచారణలో నిందితుడు, ఎవరేని వ్యక్తి నుండి తన కొరకుగాని, ఎవరేని ఇతర వ్యక్తికొరకుగాని (శాసనవిహిత ప్రతిమూల్యము కానట్టి) ఏదేని పారితోషికమును, లేక విలువగల ఏదేని వస్తువును స్వీకరించినట్లు లేక పొందినట్లు లేక స్వీకరించుటకు అంగీకరించినట్లు లేక పొందుటకు ప్రయత్నించినట్లు రుజువైనయెడల, తద్విరుద్ధముగ రుజువుచేయబడిననే తప్ప, 7వ పరిచ్ఛేదములో పేర్కొనినట్టి ప్రేరణముగ లేక బహుమానముగ, లేక సందర్భానుసారముగ ప్రతిఫలము లేకుండ లేదా తగినంతదికానిదని తనకు తెలిసియున్నట్టి ప్రతిఫలమునకుగాను, ఆ పారితోషికమును లేక, సందర్భానుసారముగ ఆ విలువగల వస్తువును అతడు స్వీకరించినట్లు లేక పొందినట్లు లేదా స్వీకరించుటకు అంగీకరించినట్లు, లేక పొందుటకు ప్రయత్నించినట్లు పురోభావన చేయవలెను.

ప్రభుత్వ సేవకుడు శాసనసమ్మతమైన ప్రతిమూల్యము కానట్టి పారితోషికమును స్వీకరించిన యెడల పురోభావన.

(2) 12వ పరిచ్ఛేదము క్రింద, లేక 14వ పరిచ్ఛేదముయొక్క ఖండము (బీ) క్రింద శిక్షింపదగు అపరాధమునకు సంబంధించిన ఏదేని విచారణలో నిందితుడు (శాసనవిహిత ప్రతిమూల్యముకానట్టి) ఏదేని పారితోషికమును, లేక విలువగల ఏదేని వస్తువును ఇచ్చినట్లు లేక ఈయజూపినట్లు లేక ఇచ్చుటకు ప్రయత్నించినట్లు రుజువైనయెడల, తద్విరుద్ధముగా రుజువుచేయబడిననే తప్ప, 7వ పరిచ్ఛేదములో పేర్కొనినట్టి ప్రేరణముగ, లేక బహుమానముగ, లేక సందర్భానుసారముగ ప్రతిఫలము లేకుండ, లేక తగినంతదికానిదని తనకు తెలిసియున్నట్టి ప్రతిఫలమునకుగాను ఆ పారితోషికమును, లేక సందర్భానుసారముగ, ఆ విలువగల వస్తువును అతడు ఇచ్చినట్లు లేక ఈయజూపినట్లు లేక ఇచ్చుటకు ప్రయత్నించినట్లు పురోభావన చేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) మరియు (2)లలో ఏమియున్నప్పటికిని, పైన తెలిపిన పారితోషికము, లేక వస్తువు అవినీతిని ఆపాదించుట సమంజసము కానంతటి అతి స్వల్పమైనదని, న్యాయస్థానము అభిప్రాయపడినచో, అది, సదరు ఉపపరిచ్ఛేదములలో దేనియందైనను నిర్దేశించిన పురోభావన చేయుటకు నిరాకరించవచ్చును.

21. ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమును చేసినట్లు ఆరోపణకు గురియైన ఏ వ్యక్తియైనను, ప్రతివాదపు సాక్షిగా ఉండుటకు అర్హుడగును; తనపైగాని, అదే విచారణలో తనతో కలిపి ఆరోపణకు గురియైన ఎవరేని వ్యక్తిపై గాని చేసిన ఆరోపణలు నిజముకావని రుజువుచేయుటకై అతడు ప్రమాణముచేసి సాక్ష్యము నీయవచ్చును. అయితే,–

సాక్ష్యము నిచ్చుటకు నిందిత వ్యక్తికి అర్హత.

(ఏ) అతడు తనంత తాను కోరిననే తప్ప అతనిని సాక్షిగా పిలువరాదు;

(బీ) అతడు సాక్ష్యము ఈయకుండుట ప్రాసిక్యూషను విమర్శకు గురి కారాదు; లేక దానివలన అతనిని గురించిగాని అదే విచారణలో అతనితో కలిపి ఆరోపణకు గురియైన ఎవరేని వ్యక్తిని గురించిగాని ఏదేని ప్రతికూల పురోభావన చేయరాదు.

(సీ) అతనిపై ఆరోపించిన అపరాధము కాకుండ ఏదేని ఇతర అపరాధమును అతడు చేసినట్లుగాని, అందుకై దోషస్థాపన జరిగినట్లుగాని, అతడు దుశ్శీలుడనిగాని చూపు వైఖరిగల ఏ ప్రశ్ననైనను,–

(i) అతడు అట్టి అపరాధమును చేసినట్లు, లేక అందుకై దోషస్థాపన జరిగినట్లు రుజువుచేయు సాక్ష్యము, అతనిపై ఆరోపించిన అపరాధమును అతడు చేసినట్లు చూపుటకు స్వీకారయోగ్యమగు సాక్ష్యమైననే తప్ప; లేక

(ii) అతడు స్వయముగగాని, అతని ప్లీడరు ద్వారాగాని తన సచ్ఛీలతను రుజువుచేసికొను ఉద్దేశముతో, ప్రాసిక్యూషను సాక్షినెవరినైనను ఏదేని ప్రశ్న అడిగిననే తప్ప, లేక తన సచ్ఛీలతను గురించి అతడు సాక్ష్యము ఇచ్చిననే తప్ప, లేక ప్రతివాదపు స్వభావము, లేదా నిర్వహణ, ప్రాసిక్యూటరు శీలముపైగాని/ ప్రాసిక్యూషను సాక్షి శీలముపైగాని నిందారోపణము చేయునదైననే తప్ప, లేక

(iii) అతడు, అదే అపరాధమును చేసినట్లు ఆరోపణకు గురియైన ఎవరేని ఇతర వ్యక్తికి వ్యతిరేకముగ సాక్ష్యము ఇచ్చిననే తప్ప–

అతనిని అడుగరాదు, అడిగినను జవాబునీయవలసినదిగ కోరరాదు.

క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 కొన్ని మార్పులకు లోబడి వర్తించుట. 1978లో 2.

22. ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమునకు సంబంధించిన ఏదేని చర్యకు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనలు వర్తింపచేయుటలో అవి–

(ఏ) 243వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో "అటుపై నిందితుణ్ణి" అను పదములకు బదులు "అటుపై నిందితుణ్ణి, తన సాక్షులుగా పరీక్షింపదలచిన వ్యక్తులు (ఎవరేని ఉన్నచో) వారి యొక్కయు, తాను ఆధారపడదలచిన దస్తావేజులు (ఏవేని ఉన్నచో) వాటియొక్కయు సూచిని తక్షణమే లేదా న్యాయస్థానము అనుమతించునట్టి గడువులోపల వ్రాతమూలకముగ ఈయవలెనని కోరవలెను; అటుపై అతనిని" అను పదములను ఉంచిన ఎట్లో అట్లు ప్రభావము కలిగియుండును;

(బీ) 309వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో మూడవ వినాయింపు తరువాత ఈ క్రింది వినాయింపును చొప్పించిన ఎట్లో అట్లు ప్రభావము కలిగియుండును; అదేదనగా–

"అయితే ఇంకను చర్యయొక్క పక్షకారు 397వ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తు చేసినాడను ఆధారముపై మాత్రమే ఆ చర్యను వాయిదా వేయరాదు లేక మొదలు పెట్టకుండ ఉండరాదు".

(సీ) 317వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) తరువాత ఈ క్రింది ఉపపరిచ్ఛేదమును చొప్పించిన ఎట్లో అట్లు ప్రభావము కలిగియుండును; అదేదనగా,–

"(3) ఉపపరిచ్ఛేదము (1) లేక, ఉపపరిచ్ఛేదము (2)లో ఏమిఉన్నప్పటికిని, న్యాయాధీశుడు, సబబని తలచినచో వ్రాసియుంచవలసిన కారణములనుబట్టి నిందితుడుగాని అతని ప్లీడరుగాని హాజరులో లేనప్పుడు పరిశీలనను లేక విచారణను సాగించి ఏ సాక్షి సాక్ష్యమునైనను, అడ్డు పరీక్షకై సాక్షిని తిరిగి పిలిపించుకొనుటకు నిందితునికిగల హక్కుకులోబడి, వ్రాసియుంచవచ్చును".

(డీ) 397వ పరిచ్ఛేదపు ఉప–పరిచ్ఛేదము (1)లో విశదీకరణమునకు ముందు ఈ క్రింది వినాయింపును చొప్పించిన ఎట్లో అట్లు ప్రభావము కలిగియుండును; అదేదనగా,–

"అయితే అట్టి చర్యలయొక్క పక్షకారు పెట్టుకొనిన దరఖాస్తుపై న్యాయస్థానము ఈ పరిచ్ఛేదము క్రింది అధికారములను వినియోగించినయెడల, న్యాయస్థానము;–

(ఏ) రికార్డును ఎందుకు తెప్పించరాదో కారణమును చూపుటకై ఇతర పక్షకారుకు అవకాశమును ఈయకుండను, లేక

(బీ) చర్యలకు సంబంధించిన రికార్డును, దాని ధ్రువీకృత నకళ్లనుబట్టి పరిశీలించవచ్చునని తాను అభిప్రాయపడినచో,

ఆ చర్యకు సంబంధించిన రికార్డును మామూలుగ తెప్పించరాదు."

పరిచ్ఛేదము 13 (1) (సీ) క్రింది అపరాధమునకు సంబంధించి ఆరోపణలోని వివరములు.

23. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ, 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సీ) క్రింద నిందితునిపై ఏదేని అపరాధము ఆరోపించినపుడు, అట్టి ఆరోపణయందు ప్రత్యేకాంశములనుగాని, ఖచ్చిత మైన తేదీలనుగాని నిర్దిష్టపరచకుండ అపరాధమునకు గురియైనట్లు చెప్పబడుచున్న ఆస్తిని, మరియు అపరాధము ఏ తేదీల మధ్య జరిగినదో ఆ తేదీలను వివరించిన చాలును; అట్లు రూపొందించిన ఆరోపణ, స్దదరు స్మృతియొక్క 219వ పరిచ్ఛేదపు భావపరిధిలో ఒకే అపరాధపు ఆరోపణగా భావింపనగును:

అయితే, అట్టి తేదీలలో మొదటి దానికి చివరి దానికి మధ్యగల కాలము ఒక సంవత్సరమునకు మించరాదు.

లంచము ఇచ్చు వ్యక్తి కథనము అతనిని అభియోగమునకు గురిచేయకుండుట.

24. తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమి ఉన్నప్పటికినీ 7 నుండి 11 వరకుగల పరిచ్ఛేదముల క్రింది లేక 13వ పరిచ్ఛేదము క్రింది లేక 15వ పరిచ్ఛేదము క్రింది అపరాధమునకై పబ్లికు సేవకునిపైగల ఏదేని చర్యలో, ఒక వ్యక్తి తాను (శాసనవిహిత ప్రతిమూల్యము కానట్టి) ఏదేని పారితోషికమును లేక విలువగల వస్తువును ఆ పబ్లికు సేవకునికి ఈయజూపినట్లు లేక ఇచ్చుటకు అంగీకరించినట్లు చెప్పు కథనము ఆ వ్యక్తిని 12వ పరిచ్ఛేదము క్రింద అభియోగమునకు గురిచేయదు.

సైనిక, నౌకా మరియు వైమానిక బలముల చట్టములకు లేక ఇతర శాసనమునకు భంగము కలుగకుండుట.

25. (1) ఈ చట్టములోనున్నదేదియు, సైనిక చట్టము, 1950, వైమానిక బల చట్టము, 1950, నౌకా బల చట్టము, 1957, సరిహద్దు భద్రతా బల చట్టము, 1968, కోస్తా రక్షక బల చట్టము, 1978 మరియు జాతీయ భద్రతా రక్షక బల చట్టము, 1986 క్రింద ఏదేని న్యాయస్థానము లేక ఇతర ప్రాధికార సంస్థ వినియోగించదగు అధికారితా పరిధికిగాని లేక వాటికి వర్తించు ప్రక్రియకుగాని భంగము కలిగించదు.

1950లో 45.
1950లో 46.
1957లో 62.
1968లో 47.
1978లో 30.
1986లో 47.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించినట్టి ఏదేని శాసన ప్రయోజనముల కొరకు, ప్రత్యేక న్యాయాధీశుని న్యాయస్థానమును సాధారణ క్రిమినలు న్యాయ స్థానముగా భావించవలెనని సందేహ నివృత్తికై ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది.

1952లోని 46వ చట్టము క్రింద నియమించిన ప్రత్యేక న్యాయాధీశులు ఈ చట్టము క్రింద నియమించిన ప్రత్యేక న్యాయాధీశులుగా వుండుట.

26. క్రిమినలు శాసన సవరణ చట్టము, 1952 క్రింద ఏదేని ప్రాంతము లేక ఏవేని ప్రాంతముల కొరకు నియమింపబడి, ఈ చట్ట ప్రారంభ మున పదవియందున్నట్టి ప్రతియొక ప్రత్యేక న్యాయాధీశుడిని, ఈ చట్టము యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద అట్టి ప్రాంతము లేక ప్రాంతములకొరకు నియమించిన ప్రత్యేక న్యాయాధీశుడుగా భావించవలెను, మరియు తదనుసారముగా, అట్టి ప్రారంభమున మరియు అప్పటి నుండి అట్టి ప్రతియొక న్యాయాధీశుడు అట్టి ప్రారంభమున తన సమక్షమున నడుచుచున్న చర్యలన్నింటి విషయమున ఈ చట్టపు నిబంధనల ననుసరించి వ్యవహరించవలెను.

అపీలు మరియు పునరీక్షణ.

1974లో 2.

27. ఈ చట్టపు నిబంధనలకులోబడి, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 ద్వారా ఉన్నత న్యాయస్థానమునకు ఒసగిన అపీలు, మరియు పునరీక్షణాధికారము లన్నింటిని, వాటిని వర్తింపజేయదగినంతమేరకు, ప్రత్యేక న్యాయాధీశుని న్యాయ స్థానము ఉన్నత న్యాయస్థానపు స్థానిక హద్దులలోపల కేసుల విచారణ జరుపుచున్న సెషను న్యాయస్థానము అయిన ఎట్లో అట్లే ఉన్నత న్యాయస్థానము వినియోగించ వచ్చును.

ఈ చట్టము ఏదేని ఇతర శాసనమునకు అదనముగా ఉండుట.

28. ఈ చట్టపు నిబంధనలు, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకు అదనముగా ఉండును, మరియు దానికి భంగము కలిగించవు. ఇందులో నున్నదేదియు, ఎవరేని పబ్లిక్కు సేవకునిప్పై ఈ చట్టము క్రింద కాకుండ ఇతర విధముగా తేదగు ఏదేని చర్య నుండి అతనిని మినహాయించదు.

1944లోని 38వ అధ్యాదేశమునకు సవరణ.

29. క్రిమినలు శాసన సవరణ అధ్యాదేశము, 1944లో,-

(ఏ) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోను, 9వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1)లోను, 10వ పరిచ్ఛేదపు ఖండము (ఏ)లోను, 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోను, 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోను "రాజ్య ప్రభుత్వము" అను పదములు ఎక్కడ వచ్చినను వాటికి బదులు "రాజ్యప్రభుత్వము లేక సందర్భానుసారముగా కేంద్ర ప్రభుత్వము" అను పదములను ఉంచవలెను;

(బీ) 10వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ)లో "మూడు మాసములు" అను పదములకు బదులు "ఒక సంవత్సరము" అను పదములను ఉంచవలెను;

(సీ) అనుసూచిలో,-

(i) 1వ పేరాను వదలి వేయవలెను;

(ii) 2వ మరియు 4వ పేరాలలో,-

(ఏ) "స్థానిక ప్రాధికార సంస్థ" అను పదముల తరువాత, "లేక కేంద్ర, ప్రొవిన్షియల్, లేక రాజ్య చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించిన ఒక నిగమము (కార్పొరేషను) లేదా ప్రభుత్వమునకు చెందిన, లేక ప్రభుత్వ నియంత్రణలోనున్న లేక ప్రభుత్వము నుండి సహాయము పొందుచున్న ప్రాధికార సంస్థ లేక నికాయము లేదా

1956లో 1. కంపెనీల చట్టము, 1956 యొక్క 617వ పరిచ్ఛేదములో నిర్వచించినట్లుగా ప్రభుత్వ కంపెనీ లేదా అట్టి నిగమము (కార్పొరేషను) ప్రాధికార సంస్థ, నికాయము లేక ప్రభుత్వ కంపెనీ నుండి సహాయము పొందుచున్న సంఘము (సొసైటీ)" అను పదము లను మరియు అంకెలను చొప్పించవలెను;

(బీ) "లేక ప్రాధికార సంస్థ" అను పదముల తరువాత "లేక నిగమము (కార్పొరేషను) లేక నికాయము, లేక ప్రభుత్వ కంపెనీ లేక సంఘము" అను పదము లను చొప్పించవలెను;

(iii) పేరా 4-ఏకు బదులు ఈ క్రింది పేరాను ఉంచవలెను, అదేదనగా:-

"4-ఏ. అవినీతి నివారణ చట్టము, 1988 క్రింద శిక్షింపదగు అపరాధము."

(iv) 5వ పేరాలో "అంశములు 2, 3, మరియు 4" అను పదములకు, అంకెలకు బదులు, "అంశములు 2,3,4 మరియు 4-ఏ" అను పదములను, అంకె లను, అక్షరములను ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తి. 1947లో 2. 1952లో 46.

30. (1) అవినీతి నివారణ చట్టము, 1947 మరియు క్రిమినలు శాసన సవరణ చట్టము, 1952 ఇందుమూలముగా రద్దుచేయబడినవి.

(2) అట్లు రద్దుఅయినప్పటికినీ, సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదపు వర్తింపునకు భంగము కలుగకుండా, ఆ విధముగా రద్దయిన చట్టముల క్రింద లేక వాటిననుసరించి చేసినది ఏదైనను లేక తీసికొనిన చర్య ఏదైనను లేక చేసినట్లు లేక తీసికొనినట్లు తాత్పర్యముగునది ఏదైనను; అది ఈ చట్టపు నిబంధనలకు అననుగుణముగ లేనంతమేరకు, ఈ చట్టమునందలి తత్సమాన నిబంధన క్రింద లేక దాని ననుసరించి చేసినట్లు లేక తీసికొనినట్లు భావించవలెను.

1860లోని 45వ చట్టముయొక్క కొన్ని పరిచ్ఛేద ములను వదలి వేయుట. 1897లో 10.

31. భారత శిక్షాస్మృతియొక్క 161 నుండి 165-ఏ వరకుగల పరిచ్ఛేదములను (రెండింటిని కలుపుకొని) వదలివేయవలెను. మరియు అట్టి వదలివేతకు, సదరు పరిచ్ఛేదములు కేంద్ర చట్టము ద్వారా రద్దు చేసియుండిన ఎట్లో అట్లే సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదము వర్తించవలెను.

కె. ఎల్. మోహన్ పూరియ,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.